ChimataMusic.com

# మధువనిలో రాధికవో..

**చిత్రం: అల్లరిబావ (1980)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రాజన్-నాగేంద్ర**

---

**పల్లవి:**

మధువనిలో రాధికవో.. మధువొలికే గీతికవో..

మధురం ఈ జీవనం.. మధురం ఈ జవ్వనం..

మనోహరం.. మనోహరం..

మధువనిలో రాధికను.. మది పలికే గీతికను..

మధురం ఈ జీవనం.. మధురం ఈ జవ్వనం..

మనోహరం..మనోహరం..

మధువనిలో రాధికవో.. మధువొలికే గీతికవో..

**చరణం 1:**

కార్తీకాన కళలే చిలికి వెలిగే జాబిలీ..

ఎదలో మల్లెల పొదలో వెలిగెను నేడీ జాబిలీ..

నీలాకాశ వీధుల్లోన వెలిగే సూర్యుడు..
వెతలే మాసిన కథలో వెలిగెను నేడీ సూర్యుడూ..

తొలి తొలి.. వలపులే.. తొలకరి.. మెరుపులై
విరిసె వేళలో.. హేళలో.. డోలలో!!

మధువనిలో రాధికను.. మది పలికే గీతికను..
మధురం ఈ జీవనం.. మధురం ఈ జవ్వనం..
మనోహరం.. మనోహరం!!

మధువనిలో రాధికను.. మధువొలికే గీతికను..

<u>**చరణం 2:**</u>

బృందావనికి మురళీధరుడు ఒకడే కృష్ణుడూ..
ఎదిగిన బాలిక ఎదగల గోపికకతడే దేవుడూ..
మధురాపురికి యమునా నదికి ఒకటే రాధిక..
మరుపై పోయిన మనసున వెలసెను నేడీ దేవతా..

వెలుగులా వీణలే.. పలికెను జాణలో..
అది ఏ రాగమో.. భావమో.. బంధమో!!

మధువనిలో రాధికవో.. మధువొలికే గీతికవో..
మధురం ఈ జీవనం.. మధురం ఈ జవ్వనం..
మనోహరం.. మనోహరం!!

ఆ హహ్ ఆహహ హ్.. ఆహహ్ ఆ ఆ ఆ..